అవినీతిపై అక్షర సమరం
మన అంకుశం
సంచలన సాయంకాలం దినపత్రిక




ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 5 | సంచిక : 360 | శనివారం 13 డిసెంబర్ 2025 | పేజీలు : 4 | వెల : 3/-

# ధాన్యంలో తేమ పేరుతో క్వింటాల్‌కు రూ. 300 కోత

## మంత్రి తనిఖీలో బయటపడ్డ మోసం

## తక్షణ చర్యలకు మంత్రి కొలుసు పార్థసారథి కలెక్టర్‌కు ఆదేశాలు



(అంకుశం, విజయవాడ, డిసెంబర్ 13): తేమ పేరుతో ధాన్యం కొనుగోలులో రైతులకు మోసం చేస్తున్న వైనం మంత్రి కొలుసు పార్థసారథి తనిఖీలో బయటపడింది. తక్షణమే స్పందించిన మంత్రి పార్థసారథి రైతుల సమక్షంలోనే కలెక్టర్‌కు ఫోన్ చేసిన సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.. కారకంపాడు గ్రామంలో పర్యటించిన రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి అనంతరం విజయవాడకు తిరిగి వెళ్తున్న సందరరేగా కొంతమంది రైతులు తాము ఎదుర్కొంటున్న సమస్యను మంత్రి గారి దష్టికి తీసుకువచ్చారు. గ్రామ రైతులు %--% ధాన్యం రంగు మారిందనిస్తూ రైతు సేవా కేంద్రాల్లో కొనుగోలు చేయడం లేదని, ప్రైవేట్ వ్యాపారస్తులు రైతుల నుంచి కేవలం రూ.1200కే ధాన్యం కొనుగోలు చేసి తరలిస్తున్నారని మంత్రికి తెలిపారు. ఈ విషయంపై వెంటనే స్పందించిన మంత్రివర్యులు, రైతు సేవా కేంద్రాల్లో ధాన్యం ఎందుకు కొనుగోలు చేయడం లేదని అక్కడి అధికారులను తీవ్రంగా ప్రశ్నించారు. ప్రైవేట్ వ్యాపారస్తుల లారీలను ఆపించి విచారణ నిర్వహించారు. ప్రైవేట్ వ్యాపారస్తులు రూ.1500కి కొనుగోలు చేస్తున్నామని చెప్పినప్పటికీ, వాస్తవంగా రైతులకు కేవలం రూ.1200 మాత్రమే చెల్లిస్తున్నట్లు మంత్రి గారి పరిశీలనలో వెల్లడైంది. దీన్నిబట్టి రైతు సేవా కేంద్ర అధికారులు, ప్రైవేట్ వ్యాపారస్తులు కుమ్మక్కై రైతులను నష్టపరుస్తున్నారని స్పష్టమైంది. మంత్రి ఆదేశాల మేరకు ధాన్యం పరీక్షించే మాయిశ్చరైజర్ యంత్రాన్ని తెప్పించి ధాన్యాన్ని పరీక్షించగా, పై పొరలో రంగు మారినప్పటికీ లోపల బియ్యం నాణ్యత బాగానే ఉందని తేలింది. ఈ అంశంపై మంత్రివర్యులు జిల్లా కలెక్టర్, డీఎంతో పాటు సంబంధిత ఉన్నతాధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇప్పటివరకు రూ.1250కి కొనుగోలు చేసిన ధాన్యానికి కూడా ప్రైవేట్ వ్యాపారస్తులు తప్పనిసరిగా రూ.1550 చెల్లించేలా చర్యలు తీసుకున్నారు. భవిష్యత్తులో రైతులను మోసం చేస్తే కఠిన చర్యలు తప్పవని అధికారులకు గట్టి హెచ్చరికలు జారీ చేశారు.

## కానిస్టేబుళ్లుగా ఎంపికైన అభ్యర్థులకు


# 16న నియామక పత్రాలు

## ఏర్పాట్లను పరిశీలించిన హోం మంత్రి అనిత, డీఐజీ సత్య యేసు బాబు



**(అంకుశం, అమరావతి, డిసెంబర్ 13):**
కానిస్టేబుళ్లుగా ఎంపికైన అభ్యర్థులకు 16న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేయనున్నారు. ఇందులో భాగంగానే మంగళగిరిలోని ఏపీఎస్పీ 6వ బెటాలియన్‌లో ఏర్పాట్లను రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత శనివారం సందర్శించారు. కానిస్టేబుల్ అభ్యర్థులకు నియామక పత్రాల జారీ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను క్షుణ?ంగా పరిశీలించారు. ఈ సందరరేగా మంత్రి అనిత పోలీస్ ఉన్నతాధికారులతో కలిసి క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ, సభా వేదిక నిర్మాణం, వేదికకు చేరుకునే మార్గాలు, పార్కింగ్ సౌకర్యాలు, వీవీఐపీ, వీఐపీలకు ఏర్పాటు చేసే వసతులు, ఇతర జిల్లాల నుండి హాజరయ్యే అభ్యర్థులు, వారి కుటుంబ సభ్యులు, బందోబస్తుకు వచ్చే పోలీస్ అధికారులు, సిబ్బందికి కల్పించాల్సిన సౌకర్యాలపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. అనంతరం, ఎక్కడ ఎలాంటి లోటుపాట్లు లేకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని, కార్యక్రమాన్ని సజావుగా, విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో కషి చేయాలని, తగినంత పోలీస్ బలగాలతో సమర్థవంతమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని హోం మంత్రి పోలీస్ ఉన్నతాధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఐజీ సత్య యేసు బాబు, గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఐపీఎస్, బెటాలియన్ కమాండెంట్ (ఎస్పీ) నగేష్ ఐపీఎస్, జిల్లా అదనపు ఎస్పీ ఏటీవీ రవికుమార్, తదితర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# 2, 3 విడతల్లో ఏం చేద్దాం?




- పల్లెల్లో గెలుపు కోసం ప్రధానపార్టీల వ్యూహరచన
- రాబోయే ఎన్నికలకు ఈ గెలుపే కొండంత బలం
- అనుకూల, ప్రతికూల ఫలాలపై చర్చలు చేస్తున్న పార్టీలు


హైదరాబాద్
మొదటి విడత పల్లె పోరు ఫలితాలను మూడు ప్రధాన పార్టీలు విశ్లేషించుకున్నాయి. మెరుగైన ఫలితాలను అందు కోవడానికి నూతన వ్యూహాలకు మరింత పదునుపెడుతు న్నాయి. ఈ నెల 11వ తేదీన జరిగిన మొదటి విడతలో సర్పంచి స్థానాలు కైవసం చేసుకున్న తీరును చూసి తమ మద్దతుదారులను గెలిపించుకోవడంపై ద ృష్టి పెడుతు న్నారు. ఫలితాలను బేరీజు వేసుకుంటున్న కాంగ్రెస్ : అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఇప్పటి వరకు లభించిన స్థానాల పరంగా కొంతమేరకు మాత్రమే సంత ృప్తిగా ఉంది. ఎమ్మెల్యేలు, ఆ పార్టీ నియోజకవర్గాల ఇన్‌ఛార్జ్‌లు తమ పార్టీలకు వచ్చిన మద్దతుకు అనుకూల, వ్యతిరేక ఫలాలను బేరీజు వేసుకుంటున్నారు. తొలి విడత ఎన్నికల్లో ప్రత్యర్థి పార్టీలకు చెందినవారి గెలుపునకు -

మిగతా3లో

# డిసెంబరు 16 నుండి జనవరి 14వ తేదీ వరకు ధనుర్మాసం

## డిసెంబరు 17వ తేదీ నుండి సుప్రభాతం స్థానంలో తిరుప్పావై

**అంకుశం న్యూస్ తిరుమల డిసెంబర్ 13**



తిరుమల శ్రీ వెంకటేశ్వరస్వామి మాసోత్సవాల్లో అత్యంత ముఖ్యమైనదిగా భావించే ధనుర్మాసం డిసెంబరు 16వ తేదీన ప్రారంభం కానుంది. ఆరోజు మధ్యాహ్నం 1.23 గంటలకు ధనుర్మాస ఘడియలు ప్రారంభం కానున్న నేపథ్యంలో డిసెంబరు 17వ తేదీ నుండి స్వామివారికి నిర్వహించే సుప్రభాత సేవ స్థానంలో తిరుప్పావై నివేదిస్తారు. కాగా జనవరి 14న ధనుర్మాస ఘడియలు ముగియనున్నాయి. ధనుర్మాసం సందరరేగా శ్రీవారికి విశేష కైంకర్యాలు నిర్వహిస్తారు. బిల్వ పత్రాలతో సహస్ర నామార్చన చేస్తారు. శ్రీవిల్లి పుత్తూరు చిలుకలను ప్రతి రోజూ స్వామివారికి అలంకరిస్తారు. ధనుర్మాసం సందరరేగా శ్రీవారికి విశేష నైవేద్యాలుగా దోశ, బెల్లం దోశ, సుండలు, సీరా, పొంగల్ వంటి ప్రసాదాలను నివేదిస్తారు. ధనుర్మాసానికి విశేష ప్రాధాన్యం పురాణాల ప్రకారం ధనుర్మాసంలో దేవతలు సూర్యోదయానికి ఒకటిన్నర గంట ముందుగా నిద్రలేచి బ్రహ్మ ముహూర్తంలో శ్రీమహావిష?వును ప్రత్యేకంగా ప్రార్థిస్తారు. కావున ఈ మాసానికి సౌరమానంలో ప్రత్యేక ప్రాధాన్యం ఉంది.

ఆండాళ్ తిరుప్పావై పారాయణం%ా %12 మంది ఆళ్వార్లలో శ్రీ ఆండాళ్(గోదాదేవి) ఒకరు. ఈమెను నాచియార్ అని కూడా పిలుస్తారు. శ్రీవేంకటేశ్వరస్వామివారిని స్తుతిస్తూ ఆండాళ్ రచించిన 30 పాశురాలను కలిపి తిరుప్పావై అంటారు. ఆళ్వార్ దివ్యప్రబంధంలో తిరుప్పావై ఒక భాగం. తమిళ సాహిత్యంలో దీనికి విశేష ప్రాచుర్యం ఉంది. శ్రీవారి ఆలయంలో నెల రోజులపాటు జరిగే తిరుప్పావై పారాయణంలో రోజుకు ఒకటి వంతున అర్చకులు నివేదిస్తారు. ఈ సందరరేలో సాధారణంగా భోగశ్రీనివాసమూర్తికి బదులుగా శ్రీక ృష?స్వామివారికి ఏకాంతసేవ నిర్వహిస్తారు. ఈ తిరుప్పావై పఠనం పూర్తిగా ఏకాంతంగా జరుగుతుంది.

## క్రీడా స్ఫూర్తితో ఉద్యోగులు

# క్రికెట్ ఆడాలి

- ఉద్యోగుల ఐక్యతకు క్రికెట్ పోటీలు
- ఫాదర్ ఫెర్రర్ ఉద్యోగస్తుల క్రికెట్ టోర్నీ
- ఫైనల్స్ కు చేరిన గుంతకల్ అనంతపురం పోలీస్ జట్లు
- రేపు ఫైనల్స్ పోటీ అనంతలో
- మచ్చా రామలింగారెడ్డి రాష్ట్ర అధ్యక్షులు ఏపీ వెట రన్స్ క్రికెట్ అసోసియేషన్

**అంకుశం స్పోర్ట్స్ ప్రతినిధి అనంతపురం డిసెంబర్ 13**

ఉద్యోగుల ఐక్యత కోసం జిల్లా వ్యాప్తంగా ఉన్న ఉద్యోగస్తులకు ప్రత్యేక క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం ఉద్యోగులకు సూర్తేనిస్తుందని ఏపీ వెటర్నస్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు మచ్చా రామలింగారెడ్డి అన్నారు అనంతపురం జిల్లా వెటర్నన్స్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫాదర్ ఫెర్రర్ ఎంప్లాయిస్ క్రికెట్ టోర్నమెంట్ సెమీఫైనల్ పోటీలు ఆర్డిటి మైదానంలో ప్రారంభమయ్యాయి ఈ ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మచ్చా రామలింగారెడ్డి గౌరవ అతిథిగా - మిగతా2లో










# అప్పుడు వద్దు... ఇప్పుడు ముద్దా...



**కడప :** షిరిడి సాయి ఎలక్ట్రికల్స్ అనే కంపెనీ పేరు వింటే తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు  జగన్ గుర్తుకు వస్తారు. వైఎస్ఆర్‌సీపీ హయాంలో ఈ కంపెనీకి ఏపీలో అగ్ర తాంబూలం దక్కింది.  పవర్ రంగానికి చెందిన కాంట్రాక్టులు, ట్రాన్స్ ఫార్మర్ల సరఫరా చేసే కాంట్రాక్టులు అన్నీ ఈ కంపెనీకే దక్కేవి. టీడీపీ నేతలు కూడా తీవ్రంగా ఆరోపణలు చేసేవారు. టీడీపీ రాగానే  ఆ కంపెనీ అక్రమాలన్నీ బయటకు తీస్తారని అనుకున్నారు. కానీ ఆ కంపెనీకి టీడీపీ ప్రభుత్వంలోనూ ప్రాధాన్యత లభిస్తోంది.  తాజాగా వంద కోట్లకుపైగా స్టాంప్ డ్యూటీని మినహాయిస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం షిరిడీసాయి ఎలక్ట్రికల్స్  అనుబంధ సంస్థ అయిన సూర్యచక్ర డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్ కు భారీ స్టాంప్ డ్యూటీ మినహాయింపు ఇచ్చింది. ఈ మినహాయింపు మొత్తం రూ. 104.51 కోట్లు. ఈ మేరకు జీవోలు జారీ అయింది. షిరిడీసాయి ఎలక్ట్రికల్స్ ఇప్పటికే శ్రీసిటీ  లో రూ. 3,000 కోట్లకు పైగా పెట్టుబడి పెట్టి సోలార్ ప్యానల్స్  ఫ్యాక్టరీ పెట్టాలనుకుంటోంది. ఇప్పుడు కంపెనీ తన అనుబంధ సంస్థ సూర్యచక్ర డెవలపర్స్ ద్వారా  కొత్తగా మరో రూ. 2,000 కోట్ల పెట్టుబడి పెడతామని మినహాయింపులు కోరింది. ప్రభుత్వం డిసెంబర్ 2025లో జారీ చేసిన ఉూ ఓబ. ఔనీ. 9 ప్రకారం.. 5,000 ఎకరాలకు పైగా కాకుండా కొనుగోలు చేసే భూమికి  100 శాతం స్టాంప్ డ్యూటీ మినహాయింపు ఇస్తున్నారు.  సూర్యచక్ర డెవలపర్స్ కొనుగోలు చేసిన భూమి విలువ రూ. 1,045 కోట్లు కాగా, దానిపై వచ్చే స్టాంప్ డ్యూటీ పూర్తిగా మాఫీ చేశారు. దీని వల్ల ఆ కంపెనీకి  రూ. 105 కోట్ల లాభం ఉంటుంది.  షిరిడీసాయికి ఇది మొదటిసారి కాదు. గతంలోనూ  2021?23 మధ్య  అంటే జగన్ హయాంలోనూ ఈ కంపెనీకి సుమారు  రూ. 200 కోట్లకు పైగా  స్టాంప్ డ్యూటీ, ల్యాండ్ కన్వర్షన్ ఛార్జీలు మాఫీ చేశారు. మొత్తం మీద ఈ కంపెనీకి ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి  రూ. 300 కోట్లకు పైగా ప్రోత్సాహకాలు వచ్చాయి.టీడీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత షిరిడి సాయి ఎలక్ట్రికల్స్ కు 8,365 ఎకరాల భూమి కేటాయించారు. పదేళ్ల కిందట షిరిడి సాయి ఎలక్ట్రికల్స్  ట్రాన్స్ ఫార్మర్లు తయారు చేసే కంపెనీ.  తర్వాత భారీ విద్యుత్ కంపెనీగా మారింది. విద్యుత్ ప్రాజెక్టులు, పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టులు కడతామని ఒప్పందాలు చేసుకుంది. ఈ కంపెనీ నర్రెడ్డి విశ్వేశ్వర్ రెడ్డి అనే వ్యక్తికి చెందినది.  రామయపట్నం వద్ద సోలార్ ప్లేట్లు తయారు చేస్తామంటూ ఓ కంపెనీ షిరిడి సాయి ఎలక్ట్రికల్స్ ఇండో సోల్ పేరుతో ప్రారంభించింది. పది లక్షల అథరైజ్డ్ క్యాపిటల్‌తో  ప్రారంభమైన ఈ కంపెనీ పెద్ద ఎత్తున భూముల్ని  తీసుకుంది. వైసీపీ ప్రభుత్వం  ఉన్నప్పుడు షిరిడిసాయి ఎలక్ట్రికల్స్‌కు కడప నగరానికి ఆనుకుని ఉన్న ఐటీ సెజ్ భూములు.కానీ డీ నోటిఫై చేసి 49.8 ఎకరాలను కేటాయించారు. సోమశిల వద్ద కూడా షిర్డీసాయి ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ సోమశిల వద్ద 900 మెగావాట్ల ప్రాజెక్టులకు అనుమతి ఇచ్చింది. అల్లూరి సీతారామరాజుజిల్లా ఎర్రవరం వద్ద 1200 మెగావాట్ల విద్యుత్ ప్రాజెక్టును షిరిడి సాయి సంస్థకు ప్రభుత్వం నామినేషన్ పద్దతిలో జగన్ ప్రభుత్వం కేటాయించింది.  ఇది  చట్ట  విరుద్ధమని  టీడీపీ ఆరోపించింది.ఈ కంపెనీ తీరుపై పవన్ కల్యాణ్ విచారణకు కూడా ఆదేశించారు.  శేషాచలం వైల్డ్ లైఫ్ రిజర్వ్ ఫారెస్ట్ పరిధిలోని భూముల్లో అక్రమ నిర్మాణాలు చేపడుతోందని ఫిర్యాదులు ఉన్నాయి.  తమ హయాంలో తమ బినామీ అని ప్రచారం చేసినా.. ఇప్పుడు ఆ సంస్థకు పెద్ద ఎత్తున భూములు,  రాయితీలు కల్పించడాన్ని వైసీపీ కూడా ప్రశ్నించడం లేదు.  ఆ సంస్థకు మద్దతుగానే వైసీపీ ఉంది. అంటే.. రెండు పార్టీలకూ షిరిడిసాయి దగ్గర సంస్థ అని అర్థమవుతోంది. కానీ ఆరోపణలు చేసిన టీడీపీ ప్రజలకు సమాధానం చెప్పాల్సి ఉంటుందన్న అభిప్రాయం వినిపిస్తోంది.

# వేమిరెడ్డే ఎందుకు టార్గెట్



**నెల్లూరు :** వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి నాన్ కాంట్రవర్సీ లీడర్. మంచి బిజినెస్ మెన్ కూడా. 2018 వరకు పాలిటిక్స్‌తో సంబంధం లేని వ్యాపారవేత్తగా ఉన్న ఆయన..అందరి వాడిగా ఉంటూ వచ్చారు. 2019లో పొలిటికల్ అరంగేట్రం చేసి వైసీపీ నుంచి ఎంపీ అయ్యారు. ఆ తర్వాత జగన్‌తో విబేధించి టీడీపీ గూటికి చేరి 2024లోనూ ఎంపీగా గెలిచారు. ఎప్పుడైతే ఫ్యాన్ స్విచ్ఛాఫ్ చేసి..సైకిల్ ఎక్కారో అప్పటినుంచి వేమిరెడ్డి..వైసీపీకి తెగ టార్గెట్ అయిపోయారట. ఒకప్పుడు వైసీపీలో ఆయనకు సన్నిహితులుగా ఉన్న నేతలంతా ఇప్పుడు ప్రత్యర్థులు అయ్యారన్న టాక్ వినిపిస్తోంది. ఆర్థికంగా బలవంతుడగా..మంచి పేరున్న లీడర్‌గా ఉన్న వేమిరెడ్డి..సైకిల్ ఎక్కడం తమకు పెద్ద మైనస్ అయిందని వైసీపీ రగిలిపోతోందట. అందుకే నెల్లూరు జిల్లా ఫ్యాన్ పార్టీ లీడర్లే కాదు..వైసీపీ అధినేత జగన్ కూడా ఆయన్నే టార్గెట్ చేస్తున్నారన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. నెల్లూరు జిల్లాలో అంగబలం, అర్ధబలం రెండూ జతకలసి టీడీపీకి అంది వచ్చిన అస్త్రంగా మారడం వల్లే..వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి వైసీపీకి టార్గెట్ అయ్యారన్న చర్చ జరుగుతోంది.ఆ మధ్య వేమిరెడ్డి రూ.400 కోట్లతో క్వార్ట్జ్ ఫ్యాక్టరీ పెట్టి..వెయ్యి మందికి ఉపాధి కల్పించాలని అనుకున్నారు. వైసీపీ నేతలు ఆ క్వార్ట్జ్ ఫ్యాక్టరీ అనుమతులు, వ్యాపారంపై ఓ రేంజ్‌లో విమర్శలు, ఆరోపణలు చేశారు. దీంతో మంచి చేద్దామని..సొంత డబ్బుతో సేవ చేద్దామని ముందుకొస్తే తనపైనే అసత్య ప్రచారాలు చేస్తున్నారని హర్ట్ అయిపోయారాయన. తనకు అవినీతి చేయాల్సిన అవసరం లేదంటూ..క్వార్ట్జ్ ఫ్యాక్టరీ ప్రతిపాదనను వెనక్కి తీసుకున్నారు. మాటలు పడలేకే క్వార్ట్జ్ బిజినెస్‌ను ఆపేస్తున్నట్లు అప్పట్లోనే ప్రకటించేశారు. ఆ ఇష్యూ తర్వాత సమయం, సందర్భం దొరికిన ప్రతీసారి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డితో పాటు ఆయన సతీమణి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిని టార్గెట్ చేస్తూనే ఉన్నారు వైసీపీ నేతలు. ఆ మధ్య వైసీపీ మాజీ ఎమ్మెల్యే ప్రసన్న కుమార్‌రెడ్డి..వేమిరెడ్డి సతీమణి ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డిని ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం లేపాయి. ఏకంగా ప్రసన్నకుమార్‌రెడ్డి ఇంటి మీద దాడి జరిగింది. ఆయనపై ప్రశాంతిరెడ్డి కేసు కూడా పెట్టారు.  ప్రసన్నకుమార్ రెడ్డి..ప్రశాంతిరెడ్డిపై ఫిర్యాదు చేశారు. వారం రోజుల పాటు అప్పట్లో ఆ ఇష్యూ వేమిరెడ్డి దంపతుల చుట్టే తిరిగింది. తర్వాత వైసీపీ నేతల తీరుపై విమర్శలు వెల్లువెత్తాయి.ఇక ఇప్పుడు లేటెస్ట్‌గా తిరుమల కల్తీ నెయ్యి కేసులో..వైవీ సుబ్బారెడ్డి పీఏ అప్పన్న అరెస్ట్ వ్యవహారం..నెమ్మదిగా వేమిరెడ్డి వైపు మళ్లించే కుట్ర జరుగుతుందని ఆరోపిస్తోంది టీడీపీ. తిరుమల లడ్డూ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటూ పోలీసుల అదుపులో ఉన్న చిన్న అప్పన్న..ఎంపీ వేమిరెడ్డి పీఏ అంటూ జగన్ చేసిన విమర్శలు చర్చకు దారి తీశాయి. దీంతో వేమిరెడ్డే డైరెక్టుగా మీడియా ముందుకు వచ్చి..వైసీపీ అధినేతకు బిగ్ సవాల్ చేశారు. ఫస్ట్ టైమ్ జగన్ మీద డైరెక్ట్ అటాక్ చేసిన వేమిరెడ్డి..తన మనసు రగిలిపోతోందని..అందుకే..జగన్‌పై కామెంట్లు చేయాల్సి వస్తోందని చెప్పుకొచ్చారు. చిన్న అప్పన్నకు తాను డబ్బులు ఇచ్చిన మాట వాస్తవమేనని వేమిరెడ్డి.. అప్పన్న కుటుంబం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉంటే సాయం చేశానన్నారు. సేవాభావంతోనే అప్పన్న కుటుంబానికి రూ.50 వేలు ఇచ్చినట్లు చెప్పారు. తానేదో తప్పు చేసినట్టు జగన్ మాట్లాడారని మండిపడ్డ వేమిరెడ్డి..తనపై చేసిన ఆరోపణలపై దేవుడి ముందు ప్రమాణం చేయాలంటూ సవాల్ చేశారు.వైసీపీని వీడినప్పటి నుంచి వేమిరెడ్డి దంపతులు ఇద్దరూ రాజకీయంగా ఒడిదుడుకులు ఎదుర్కొన్నా.. నిలదొక్కుకుంటున్నారన్న చర్చ జరుగుతోంది. ఇటు తమ నియోజకవర్గాల్లోనూ..అటు ప్రజల్లోనూ వారి గ్రాఫ్ పెరుగుతోందే తప్ప..ఎక్కడా మైనస్ కావడం లేదంటూ ప్రత్యర్థులు అసూయ పడుతున్నారట. స్వయంగా చేస్తున్న సాయాలు కొన్నయితే..రాజకీయ నాయకులుగా పనులు కూడా వారి ఇమేజ్‌ను అంతకంతకు పెంచుతున్నాయట. అంతేకాదు..ప్రత్యర్థులు చేస్తున్న పాలిటిక్స్ కూడా వారికే రివర్స్ అవుతున్నాయని అంటున్నారు. అప్పుడు ప్రసన్న కుమార్ రెడ్డి కామెంట్స్ అయినా..ఇప్పుడు జగన్ ఆరోపణలు అయినా..క్వార్ట్జ్ ఫ్యాక్టరీ విషయంలో అయినా.. వేమిరెడ్డికే ప్లస్ పాయింట్ అయింది తప్ప..ఆయన ఇమేజ్‌కు వచ్చిన ఇబ్బందేమి లేదని తెలుగు తమ్ముళ్లు చర్చించుకుంటున్నారు. ఇలా ఇష్యూ ఏదైనా ఏడాదిన్నర కాలంలో వేమిరెడ్డి వైసీపీకి టార్గెట్ అవడం అయితే పొలిటికల్ హాట్ టాపిక్‌గా నడుస్తోంది.

# మళ్లీ మొదటికొచ్చిన రాజీనామాలు

**ఏలూరు**

ఆంధ్రప్రదేశ్ శాసన మండలిలో  రాజీనామాల వ్యవహారం ఒక అంతులేని న్యాయ పోరాటంగా మారుతోంది. తమ రాజీనామాలను ఆమోదించాలంటూ పలువురు ఎమ్మెల్సీలు కోరుతుండగా, మండలి ఛైర్మన్ మోషేన్ రాజు  తీసుకుంటున్న నిర్ణయాలు రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశమవుతున్నాయి. హైకోర్టు సింగిల్ బెంచ్ గడువు విధించడంతో ఈ వివాదానికి తెరపడుతుందని భావించిన తరుణంలో, ఛైర్మన్ అనూహ్యంగా అప్పీల్ దాఖలు చేయడం ద్వారా ఈ ఎపిసోడ్‌కు కొత్త ట్విస్ట్ ఇచ్చారు. దీంతో ఇప్పట్లో రాజీనామాల ఆమోదం ఉండకపోవచ్చనే సంకేతాలు వెలువడుతున్నాయి.దాదాపు ఏడాది క్రితం ఎమ్మెల్సీ పదవులకు రాజీనామా చేసిన జయమంగళ వెంకట రమణ తదితరులు, తమ లేఖలను ఛైర్మన్ ఆమోదించడం లేదని హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారణ జరిపిన హైకోర్టు సింగిల్ బెంచ్, నాలుగు వారాల్లోగా తగిన నిర్ణయం తీసుకోవాలని మండలి ఛైర్మన్‌ను ఆదేశించింది. ఈ ఆదేశాల మేరకు మోషేన్ రాజు రాజీనామా చేసిన సభ్యులను పిలిపించి, వారి వివరణ తీసుకున్నారు. దీంతో రాజీనామాల ఆమోదం లాంఛనమే అని అంతా భావించారుకానీ, ఇక్కడే అసలు కథ మొదలైంది.  స్పీకర్ లేదా ఛైర్మన్ నిర్ణయాధికారాల్లో న్యాయస్థానాలు కాలపరిమితిని విధించలేవన్న వాదనతో మోషేన్ రాజు డివిజన్ బెంచ్‌లో అప్పీల్ దాఖలు చేశారు. సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ ఆయన వేసిన ఈ పిటిషన్, రాజీనామాల ప్రక్రియను మళ్లీ నిలిపివేసింది. ఫిరాయింపుల చట్టం లేదా రాజీనామాల ఆమోదం విషయంలో అసెంబ్లీ స్పీకర్ లేదా మండలి ఛైర్మన్‌కు ఉండే విశేష అధికారాలుంటాయి. అయితే వాళ్లు నిర్ణయం తీసుకోకుండా నిరవధికంగా జాప్యం చేస్తుంటే న్యాయస్థానాల జోక్యం చేసుకోవడం మరో అంశం. గతంలో సుప్రీంకోర్టు నిర్ణీత గడువులోగా శాసనసభాధిపతులు నిర్ణయం తీసుకోవాలని సూచించింది. అయితే, తన పరిధిలోని అంశాల్లో కోర్టు గడువు విధించడం సరికాదన్నది ఛైర్మన్ వాదనగా కనిపిస్తోంది. ఈ సాంకేతిక అంశాన్ని అడ్డం పెట్టుకుని రాజీనామాల ఆమోదాన్ని మరింత ఆలస్యం చేయడమే వ్యూహంగా విశ్లేషకులు భావిస్తున్నారు.రాజీనామా చేసిన ఎమ్మెల్సీల పరిస్థితి ప్రస్తుతం ముందు నుయ్యి.. వెనుక గొయ్యి అన్న చందంగా మారింది. వాళు రాజకీయంగా వేరే పార్టీలో చేరాలన్నా, సాంకేతికంగా ఇంకా మండలి సభ్యులుగానే కొనసాగుతుండటం వారికి ఇబ్బందికరంగా మారింది. రాజీనామా ఆమోదం పొందితే, ఖాళీ అయిన స్థానాలకు ఉప ఎన్నికలు వచ్చే అవకాశం ఉంటుంది. కానీ, ఈ జాప్యం వల్ల ఆ అవకాశాలు సన్నగిల్లుతున్నాయి. కోర్టు తదుపరి విచారణను 18వ తేదీకి వాయిదా వేసింది. అక్కడ కూడా వెంటనే తీర్పు రాకపోతే, ఈ వ్యవహారం నెలల తరబడి సాగే అవకాశం ఉంది.మండలిలో ప్రస్తుతం ఉన్న బలాబలాలు, భవిష్యత్తులో జరగబోయే మార్పులను దృష్టిలో ఉంచుకునే ఈ జాప్యం జరుగుతోందనే వాదన బలంగా వినిపిస్తోంది. రాజీనామాలను వెంటనే ఆమోదిస్తే, అధికార కూటమికి రాజకీయంగా మైలేజ్ దక్కే అవకాశం ఉంది. అందుకే, న్యాయపరమైన చిక్కులను చూపిస్తూ, ఈ ప్రక్రియను సాధ్యమైనంత వరకు సాగదీయడమే వైసీపీ వ్యూహంగా కనిపిస్తోంది.మొత్తానికి, హైకోర్టు సింగిల్ బెంచ్ తీర్పు తర్వాత సానుకూల నిర్ణయం వస్తుందని ఆశించిన ఎమ్మెల్సీలకు, ఛైర్మన్ అప్పీల్ నిర్ణయం శరాఘాతంలా తగిలింది. ఈ వ్యవహారం న్యాయస్థానాల పరిధిలోకి వెళ్లినందున, ఇక ఇప్పట్లో తెగేలా లేదు. డివిజన్ బెంచ్ ఎలాంటి తీర్పు ఇస్తుంది? రాజీనామాలపై ఛైర్మన్ అంతిమ నిర్ణయం ఎప్పుడు తీసుకుంటారు? అన్నది తేలాలంటే మరికొంత కాలం వేచి చూడక తప్పదు. అప్పటి వరకు రాజీనామా చేసిన ఎమ్మెల్సీలకు నిరీక్షణ తప్పదు.

## లక్రీడా స్ఫూర్తితో ఉద్యోగులు క్రికెట్ ఆడాలి

-మొదటిపేజీ తరువాయి

యుగంధర్ రెడ్డి జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి, ఆర్గనైజింగ్ సెక్రటరీ విజయరాజు జాయింట్ సెక్రటరీ శ్రీధర్ ఇతర అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందరరేగా ముఖ్య అతిథి మచ్చా రామలింగారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా అనంతపురం జిల్లాలో ఉద్యోగుల కోసం ఒక ప్రత్యేక క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయమని నిత్యం పనిఒత్తిడిలో ఉన్నటువంటి ఉద్యోగులకు ఇటువంటి పోటీలు నిర్వహించడం ద్వారా వారిలో నూతన ఉత్సాహాన్ని నింపడానికి ఎంతగానో ఉపయోగపడతాయని మచ్చా అన్నారు జిల్లాలోని 20 టీములు ఉద్యోగస్తుల క్రికెట్ జట్లు ఈ పోటీల్లో పాల్గొనడం ఒక మంచి పరిణామం అని ఇది ఇతర జిల్లాలకు కూడా స్ఫూర్తినిస్తుందని ఇటువంటి పోటీలు నిత్యం నిర్వహించడం ద్వారా ఉద్యోగులకు ఎంతగానో ఉపయోగపడతాయని క్రికెట్ క్రీడ కూడా స్ఫూర్తినిస్తుందని మచ్చా అన్నారు జిల్లా కార్యదర్శి యుగంధర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ఉద్యోగులకు ప్రత్యేక టోర్నమెంట్ నిర్వహించడం గత 30 సంవత్సరాలుగా మచ్చా రామలింగారెడ్డి నాయకత్వంలో ఈ టోర్నమెంట్ జరుగుతున్నాయని ఇది ఉద్యోగులకు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు మొదటి సెమి ఫైనల్ మ్యాచ్ గుంతకల్ రైల్వే జట్టు, కదిరి టీచర్స్ జట్లు మధ్య సెమీఫైనల్ పోటీని మచ్చా రామలింగారెడ్డి బ్యాటింగ్ చేసి లాంఛనంగా ప్రారంభించారు ఈ కార్యక్రమంలో అంపైర్లు వెంకటేష్ నవీన్ సీనియర్ క్రికెటర్లు వెటర్నన్స్ క్రికెట్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు రేపు ఉద్యోగుల క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ ఉంటుందని అనంతరం విజేతలకు బహుమతులు అందజేయడం జరుగుతుందని ఆర్గనైజింగ్ సెక్రటరీ కె.విజయరాజు తెలిపారు

## భూములివ్వకుంటే సేకరణే!

రాజధాని అమరావతి రైతులు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యల పరిష్కారంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ద ృష్టి సారించాయి. ఈ అంశంపై ఏర్పాటు చేసిన త్రిసభ్య కమిటీ సమావేశం అనంతరం కేంద్ర గ్రామీణాభివ ృద్ధి శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ కీలక విషయాలు వెల్లడించారు. ల్యాండ్ పూలింగ్‌కు ఇప్పటికీ భూములు ఇవ్వని రైతులతో మరోసారి చర్చలు జరుపుతామని, ఒకవేళ వారు అంగీకరించకపోతే వచ్చే నెల మొదటి వారంలో భూసేకరణ నోటిఫికేషన్ జారీ చేయాల్సి వస్తుందని ఆయన స్పష్టం చేశారు. సమావేశం అనంతరం మీడియాతో మాట్లాడిన పెమ్మసాని, సుమారు 2,400 ఎకరాల భూమి ఇంకా ల్యాండ్ పూలింగ్ పరిధిలోకి రాలేదని తెలిపారు. వీధిపోటు వంటి సమస్యలున్న ప్లాట్లకు ఒకసారి మార్పులు చేసే అవకాశం కల్పిస్తామని రైతులకు సూచించారు. అయితే, "ప్రతి నెలా వాస్తు మార్పులు చేయడం సాధ్యం కాదు. సమస్యలు ఉన్నవారు ఒకేసారి వచ్చి పరిష్కరించుకోవాలి" అని ఆయన తేల్చి చెప్పారు. జరీబు భూముల సమస్య పరిష్కారానికి నెల రోజుల సమయం పడుతుందని, సాయిల్ టెస్ట్ తర్వాత తుది నిర?యం తీసుకుంటామని తెలిపారు. తాడికొండ బైపాస్ నిర్మాణం వల్ల నష్టపోయిన రైతులకు టీడీఆర్ బాండ్లు అందజేస్తామని పెమ్మసాని భరోసా ఇచ్చారు. హెల్త్ కార్డుల అంశంపై గ్రామసభలు నిర్వహించి నిర?యిస్తామని చెప్పారు. గ్రామాల్లో డీపీఆర్ ప్రకారం మౌలిక సదుపాయాల కల్పన, ఎల్‌పీఎస్ ప్రాంతాల్లో సరిహద్దు రాళ్ల ఏర్పాటు త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. పెండింగ్‌లో ఉన్న 18 కమ్యూనిటీ హాళ్లు, శ్మశానాల పనులను కూడా త్వరితగతిన పూర్తి చేస్తామని మంత్రి వివరించారు.

## ఉదయం విజ్ఞప్తి.. సాయంత్రం రోడ్డు

-మొదటిపేజీ తరువాయి

ఉదయం విజ్ఞప్తి చేయగా.. ఆ సాయంత్రానికే రోడ్డు నిర్మాణానికి అనుమతులు ఇచ్చేలా పవన్ కళ్యాణ్ చర్యలు తీసుకోవడంతో దీపికతో పాటు ఆ గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కాగా, మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో డిసెంబర్ 12వ తేదిన క్రికెటర్లు, శిక్షకులు, సహాయక సిబ్బందితో డిప్యూటీ సీఎం సమావేశమయ్యారు. ప్రపంచ కప్ సాధించిన క్రికెటర్లను అభినందించారు. ఒక్కో క్రికెటర్‌కు రూ. 5 లక్షల చొప్పున, శిక్షకులకు రూ.2 లక్షలు చొప్పున చెక్కులు అందించారు. అంతేకాకుండా, ప్రతి మహిళా క్రికెటర్‌కు పట్టు చీర, శాలువాతో పాటు జ్ఞాపిక, కొండపల్లి బొమ్మలు, అరకు కాఫీతో కూడిన బహుమతులను కూడా అందించి వారిని ప్రత్యేకంగా సత్కరించారు.

## అమరావతికి అడ్డంకులు క్లియరైనట్టేనా

-మొదటిపేజీ తరువాయి

చూడాల్సి వస్తుందని చెబుతున్నారు. ఈ వ్యవహారంపై అటు కేంద్రం నుంచి కానీ, రాష్ట్ర ప్రభుత్వం నుంచి కానీ ఎలాంటి ప్రకటనలు చేయలేదు. టీడీపీ వర్గాలు కూడా సైలెంట్‌గా ఉన్నాయి. కేంద్రానికి బిల్లు పంపిన సంగతిని మాత్రం ఇప్పటికే ప్రకటించారు. పీ క్యాబినెట్ మే 19, 2025న అమరావతిని రాజధానిగా గుర్తించే రెజల్యూషన్ ఆమోదించి, కేంద్రానికి పంపింది. ఈ రెజల్యూషన్‌లో 2014-2024 వరకు హైదరాబాద్ ఉమ్మడి రాజధానిగా ఉన్న విషయాన్ని పేర్కొంటూ, 2024 తర్వాత అమరావతిని ఏకైక క్యాపిటల్‌గా చట్ట చేయానలని కోరుతున్నారు.  కేంద్ర న్యాయమంత్రిత్వ శాఖ ఈ ప్రతిపాదనకు ఆమోదం తెలిపినట్లుగా తెలుస్తోంది.  కేంద్రం 2014 చట్టం సెక్షన్ 5(2)ను సవరించే బిల్లును ప్రవేశపెట్టాలని నిర్ణయించింది. ఈ బిల్లు అమరావతిని రాజధానిగా చట్టబద్ధంగా గుర్తిస్తూ, భవిష్యత్ ప్రభుత్వాలు రాజధాని మార్చకుండా రక్షణ ఇస్తుంది. అయితే, రెట్రోస్పెక్టివ్‌గా 2014 నుంచే  అమరావతిని గుర్తించాలా లేక 2024 నుంచా అనే టెక్నికల్ ఇష్యూస్ వల్ల ఆలస్యమవుతోంది. యూనియన్ లా మినిస్ట్రీ డ్రాఫ్ట్ బిల్లుపై కొన్ని ప్రశ్నలు లేవ ని, సరైన లీగల్ జస్టిఫికేషన్‌తో మళ్లీ సమర్పించమని  చెప్పింది.నవంబర్ 22, 2025న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హోం మంత్రి అమిత్ షాతో చర్చించారు. డ్రాఫ్ట్ బిల్లు యూనియన్ లా డిపార్ట్‌మెంట్ పరిశీలనలో ఉంది.  ఈ బిల్లు యూనియన్ క్యాబినెట్ ముందుకు రానుందని, తదుపరి పార్లమెంట్ సెషన్‌లో ప్రవేశపెట్టే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. కేంద్ర మంత్రి వర్గంలో బిల్లు చర్చించిన తర్వాత పూర్తి స్పష్టత వస్తుందని అధికారుల అంచనా.

## సంక్రాంతి పండుగకు భారీగా ట్రైన్స్

**విజయవాడ :** సంక్రాంతి పండుగ రద్దీని దృష్టిలో ఉంచుకుని దక్షిణ మధ్య రైల్వే పలు ప్రత్యేక రైళ్లను ప్రకటించింది. సాధారణంగా టికెట్లు దొరకని ఈ సమయంలో.. ఈ రైళ్లు ప్రయాణికులకు ఉపశమనం కలిగిస్తాయి. సికింద్రాబాద్-అనకాపల్లి (జనవరి 4, 11, 18 తేదీల్లో), హైదరాబాద్-గోరఖ్‌పూర్ (జనవరి 9, 16, 23 తేదీల్లో) రూట్లలో ఈ రైళ్లు నడుస్తాయి. ఈ ప్రత్యేక రైళ్లకు విజయవాడ, ఖమ్మం, వరంగల్, నిజామాబాద్ వంటి స్టేషన్లలో స్టాప్‌లు ఉంటాయి. ప్రయాణికులు ముందుగానే రిజర్వేషన్ చేసుకుని ప్రయాణ సౌకర్యాన్ని పొందవచ్చు.సంక్రాంతి పండుగ సమయంలో రైలు ప్రయాణం అనేది తెలుగు రాష్ట్రాల ప్రజలకు, ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ వాసులకు పెద్ద సవాలు. హైదరాబాద్, బెంగళూరు వంటి మెట్రో నగరాల్లో ఉద్యోగాలు చేసేవారు అధిక సంఖ్యలో తమ స్వగ్రామాలకు వెళ్లేందుకు ప్రయత్నించడంతో.. ఆ సమయంలో రైలు రిజర్వేషన్ టికెట్స్ దొరకడం చాలా కష్టంగా ఉంటుంది. ఒక వేళ బుక్ చేసుకున్నా.. వెయిటింగ్ లిస్ట్‌లో ఉండటం సాధారణంగా కనిపిస్తుంది. ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని, దక్షిణ మధ్య రైల్వే ప్రయాణీకుల రద్దీని తగ్గించేందుకు ముందస్తుగా కొన్ని ప్రత్యేక రైళ్లను ప్రకటించింది.సంక్రాంతి పండుగ రద్దీని దృష్టిలో ఉంచుకుని.. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని వివిధ ముఖ్య ప్రాంతాలకు (విశాఖపట్నం, కాకినాడ, తిరుపతి, విజయవాడ వంటివి) అనుసంధానం చేస్తూ ఈ ప్రత్యేక రైళ్లను నడుపుతున్నారు. ఈ రైళ్ల షెడ్యూల్ వివరాలను రైల్వే ప్రకటించింది. అందులో ఒకటి.. సికింద్రాబాద్- అనకాపల్లి మధ్య స్పెషల్ (07041/07042) ట్రైన్. రైలు నంబర్ 07041 సికింద్రాబాద్- అనకాపల్లి వరకు.. 2026 జనవరి నెలలో ఆదివారాల్లో అంటే జనవరి 4, 11, 18 తేదీల్లో ఈ రైలు నడుస్తుంది. రైలు నంబర్ 07042 అనకాపల్లి- సికింద్రాబాద్ వరకు.. 2026 జనవరి నెలలో సోమవారాలు అంటే జనవరి 5, 12, 19 తేదీల్లో నడుస్తుంది.ఇక హైదరాబాద్- గోరఖ్‌పూర్ స్పెషల్ (07075/07076) ట్రైన్ విషయానికి వస్తే.. రైలు నంబర్ 07075 హైదరాబాద్- గోరఖ్‌పూర్ వరకు.. జనవరి నెలలో శుక్రవారాల్లో అంటే జనవరి 9, 16, 23 తేదీల్లో నడుస్తుంది. రైలు నంబర్ 07076 గోరఖ్‌పూర్ ? హైదరాబాద్ మధ్య.. జనవరి నెలలో ఆదివారాల్లో అంటే జనవరి 11, 18, 25 తేదీల్లో నడుస్తుంది.మచిలిపట్నం- అజ్మీర్ మధ్య స్పెషల్ (07274/07275) ట్రైన్.. రైలు నంబర్ 07274 మచిలీపట్నం- అజ్మీర్ వరకు.. ఈ రైలు 2025 డిసెంబర్ 21వ తేదీన (ఆదివారం) ప్రయాణిస్తుంది. రైలు నంబర్ 07275 అజ్మీర్-మచిలీపట్నం వరు.. ఈ రైలు 2025 డిసెంబర్ 28వ తేదీన నడుస్తుంది.ఈ ప్రత్యేక రైళ్లు పలు ముఖ్యమైన స్టేషన్లలో ఆగుతాయి. ఉదాహరణకు.. సికింద్రాబాద్-అనకాపల్లి రూట్‌లో ఇవి గుడివాడ, విజయవాడ, ఖమ్మం, డోర్నకల్ వంటి

# కూటమి ప్రభుత్వ పాలనలో రైతుల జీవితం అస్తవ్యస్తం-మాజీ ఎమ్మెల్యే సత్తి

- కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న రైతులు
- పంటలకు గిట్టుబాటు ధరలు లేవు, యూరియా కొరత...

అనపర్తిలో వరి బస్తా రూ.250 తక్కువకు అమ్ముకునే పరిస్థితి

- మిల్లర్లను ప్రశ్నించలేని స్థానిక శాసనసభ్యుడు నల్లమిల్లి రామక ృషా?రెడ్డి
- దీపోత్సవం పేరిట మిల్లర్ల నుంచి అధిక మొత్తంలో వసూళ్లు- యూరియా కోసం బార్లు తీరిన క్యూలైన్లు
- రోజుకు రూ.1,000 నుంచి రూ.2,000 వరకు కూలీ నష్టం
- రైతుల ఆగ్రహాన్ని కూడా రాజకీయ కుట్రగా చిత్రీకరిస్తున్న ఎమ్మెల్యే నల్లమిల్లి.




**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ డిసెంబర్ 13:** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్ర వ్యాప్తంగా రైతులు ఏ స్థాయిలో ఇబ్బందులు పడుతున్నారో నేడు ప్రజలందరికీ స్పష్టంగా కనిపిస్తోందని మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి పేర్కొన్నారు. పండించిన పంటకు గిట్టుబాటు ధరలు లేక, దళారీ వ్యవస్థకు బలై రైతులు ఆర్థికంగా నలిగిపోతున్నారని ఆయన ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యంగా అనపర్తి నియోజకవర్గంలో పరిస్థితి అత్యంత దయనీయంగా మారింది. రైతులు వరి బస్తాను సుమారు రూ.250 తక్కువ ధరకు అమ్ముకోవాల్సిన దుస్థితి నెలకొందని, ఈ దుస్థితిపై మిల్లర్లను ప్రశ్నించలేని స్థాయిలో స్థానిక శాసనసభ్యుడు నల్లమిల్లి రామక ృషా?రెడ్డి ఉన్నారని డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి అన్నారు. దీపోత్సవం పేరుతో మిల్లర్ల నుంచి పెద్ద ఎత్తున వసూళ్లు చేసిన కారణంగా, మిల్లర్లను ప్రశ్నించే ధైర్యం లేక రైతుల బాధలను పట్టించుకోని పరిస్థితి ఏర్పడింది. రైతులు గిట్టుబాటు ధరల కోసం ఆందోళన చెందుతుంటే, మరోవైపు వరి సాగుకు అత్యవసరమైన యూరియా కూడా అందించలేని దిక్కుమాలిన స్థితిలో కూటమి ప్రభుత్వం ఉందని మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి అన్నారు. అనపర్తి నియోజకవర్గంలో యూరియా కోసం రైతులు క్యూలైన్లలో గంటలు తరబడి వేచిచూడాల్సిన పరిస్థితి నెలకొందని అన్నారు. రైతుల ఆవేదన, ఆగ్రహావేశాలు అక్కడ ప్రతిధ్వనిస్తున్నాయి. యూరియా కోసం రోజు మొత్తం వేచి ఉండటం వల్ల వారు రూ.1,000 నుంచి రూ.2,000 వరకు కూలీ డబ్బులు కోల్పోతున్నారని డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి పేర్కొన్నారు. అంత కష్టపడి వేచి ఉన్నా, ఎకరానికి ఒక బస్తా మాత్రమే ఇస్తామనే నిబంధన రైతుల సహనాన్ని పరీక్షిస్తోందని, వాస్తవానికి ఒక్కో ఎకరానికి కనీసం నాలుగు బస్తాల యూరియా అవసరం, యూరియా కొరత లేదని ప్రభుత్వం, మరియు స్థానిక శాసనసభ్యుడు నల్లమిల్లి రామక ృషా?రెడ్డి చెబుతున్నారు. అలాంటప్పుడు అవసరమైనన్ని బస్తాలు ఎందుకు ఇవ్వడం లేదని ఆయన ప్రశ్నించారు.
ఇవన్నీ చూసినా, రైతుల ఆవేదనను కూడా వైసీపీ కుట్ర అని చిత్రీకరించడం శాసనసభ్యుడి అవివేకానికి, నీచ స్వభావానికి నిదర్శనం అని డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి అన్నారు. రైతులు ఇబ్బందులకు గురవుతుంటే కూడా, క్షేత్రస్థాయికి వెళ్లి వారి పరిస్థితిని తెలుసుకునే ధైర్యం నల్లమిల్లి రామక ృషా?రెడ్డికి లేదు. ఒక్కసారి అయినా యూరియా క్యూలైన్ల వద్దకు వెళ్లి రైతుల కష్టాన్ని చూడగలిగితే నీకు నిజం అర్థమయ్యేది రామక ృషా?రెడ్డి అని డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి పేర్కొన్నారు. విషం చిమ్మడం నల్లమిల్లి రామక ృషా?రెడ్డి నైజం....ఆధారాలతో సహా నిజాలు చూపించడం మా నైజం అని డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి స్పష్టం చేశారు.

# అనంత లో అభివ ృద్ధి పనులు ప్రారంభం

- కోటి 40లక్షలతో రోడ్లు, డ్రైన్లు, కమ్యూనిటీ హాల్ ప్రారంభం
- ఒకటిన్నర ఏడాదిలో రూ.కోట్ల రూపాయలతో అభివ ృద్ధి పనులు చేస్తున్నాం..
- దగ్గుబాటి ప్రసాద్ఎమ్మెల్యే
- వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో విజయ దుందిబి మోగిస్తాం.. ఎంపీ అంబికా

గత ఐదేళ్లలో ఎక్కడా పనులు చేయకుండా నగరాన్ని భ్రష్టు పట్టించారని.. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విమర్శలు చేశారు. అనంతపురం నగరంలో ఆయన ఎంపీ అంబికా లక్ష్మీనారాయణతో కలసి పలు అభివ ృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. ముందుగా రాంనగర్ పార్కు వద్ద 82 లక్షలతో సిసి రోడ్డుకు భూమి పూజ చేశారు. శ్రీకంఠం సర్కిల్ వద్ద 40లక్షల రూపాయలతో సిసి డ్రైన్ కు భూమి పూజ చేశారు. ఉమానగర్ 20లక్షలతో నిర్మించిన కమ్యూనిటీ హాల్ ను ప్రారంభించారు. హౌసింగ్ బోర్డు లోని ఎస్బిఐ కాలనీలో మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఎమ్మెల్యే స్వయంగా మొక్కలు నాటి నీరు పోశారు.






ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ గత ఐదేళ్ల వైసీపీ పాలనలో నగరాన్ని నాశనం చేశారని విమర్శలు చేశారు. ఎక్కడ చూసినా రోడ్లు, డ్రైనేజీలు సమస్యలు కనిపిస్తున్నాయన్నారు. ఒకటిన్నర ఏడాదిలోని కోట్ల రూపాయలతో అన్ని డివిజన్లోనూ రోడ్లు, డ్రైనేజీలు నిర్మిస్తున్నట్లు తెలిపారు. సుదీరకాలంగా పెండింగ్ లో ఉన్న రుద్రంపేట రోడ్డు, రాంనగర్ 80 ఫీట్ రోడ్లను పూర్తి చేశామన్నారు. గత వైసిపి ప్రభుత్వం లో ఏ రోజైనా వీటి గురించి పట్టించుకున్నారా అంటూ ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎక్కడ ఏ సమస్య ఉన్నా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ వెంటనే స్పందిస్తున్నారని.. గతంలో ఎప్పుడూ లేనివిధంగా నగరంలో రోడ్లు, డ్రైనేజీలు నిర్మిస్తున్నారన్నారు. ఓవైపు అభివ ృద్ధి మరోవైపు సంక్షేమం కార్యక్రమాలతో కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తోందన్నారు. ప్రస్తుతం జరుగుతున్న అన్ని కార్యక్రమాలు పూర్తి చేసి.. నగరాన్ని సుందరంగా మారుస్తామన్నారు. వచ్చే ఎన్నికల్లో నగరంలో దుందిబి మోగిస్తామని ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ ధీమా వ్యక్తం చేశారు.

# ఫైనల్స్ చేరిన రైల్వే ఇంజనీర్స్, అనంత పోలీస్



APVCA (A.P. VETERANS CRICKET ASSOCIATION, ANANTAPURAMU, A.P.(515001))





- బ్యాటింగ్ లో రాణించిన నాగరాజు, గోవర్ధన్, చందు , రఘు

**అంకుశం స్పోర్ట్స్ ప్రతినిధి అనంతపురం డిసెంబర్ 13:** ఫాదర్ ఫెర్రర్ ఉద్యోగస్తుల క్రికెట్ టోర్నీ ఫైనల్స్ కు చేరిన రైల్వే ఇంజనీర్స్, అనంతపురం పోలీస్ జట్లు ఆంధ్రప్రదేశ్ వెటరన్స్ క్రికెట్ అసోసియేషన్, ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ డెవలప్మెంట్ ట్రస్ట్ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ ఉద్యోగుల క్రికెట్ టోర్నమెంట్ సెమి ఫైనల్స్ మ్యాచ్ లు శనివారం అనంత క్రీడా మైదానంలోని రాయలసీమ క్రికెట్ గ్రౌండ్ లో నిర్వహించారు ఉదయం మొదటి సెమీఫైనల్స్ లో రైల్వే ఇంజనీర్స్, కదిరి టీచర్స్ మధ్య జరిగిన మ్యాచ్ లో రైల్వే ఇంజనీర్స్ జట్టు 7 వికెట్లతో కదిరి టీచర్స్ పై విజయం సాధించి ఫైనల్స్ కు చేరుకుంది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న కదిరి టీచర్స్ 20 ఓవర్లలో 128/5 పరుగులను చేశారు చందు (45), ఆనంద్ (22), యోగి (13) పరుగులు చేశారు. రైల్వే ఇంజనీర్స్ బౌలర్లు అశోక్ 2, శ్రీధర్, శ్రీనివాస్, ఖాదర్ ఒక్కొక వికెట్ తీశారు. రైల్వే ఇంజనీర్స్ జట్టు 17 ఓవర్లలో 135/3 పరుగుల చేసి 7 వికెట్లతో విజయం సాధించారు నాగరాజు (60) అర్ధ సెంచరీతో ఆకట్టుకున్నాడు. సుమిత్ (25), రమేష్ (19) శ్రీధర్ (15) పరుగులు తీశారు. కదిరి టీచర్స్ బౌలర్లు అదిశేషు, హరీష్, యోగి ఒక్కొక్క వికెట్ తీసుకున్నారు.

**ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ వెర్సెస్ అనంతపురం పోలీస్**
రెండోవ సెమీఫైనల్స్ మ్యాచ్ హెూరాహెూరీ పోరులో అనంత పోలీస్ జట్టు విజయం సాధించింది అనంత పోలీస్ జట్టు ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ జట్టు పై 6 వికెట్లతో విజయం సాధించి ఫైనల్స్ కు చేరుకుంది టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ జట్టు 20 ఓవర్లలో 168/4 పరుగులు తీశారు గోవర్ధన్ (47) రవి (32) గిరి (28) దినేష్ 19, ఉదయ్ 14 పరుగులతో నాటౌట్ గా నిలిచారు. అనంతపురం పోలీస్ బౌలర్లు విషు? 2 నాగరాజు 2 వికెట్లు తీసుకున్నారు అనంతపురం పోలీస్ 18 ఓవర్లలోనే 169 పరుగుల లక్ష్యాన్ని ఛేదించి 6 వికెట్లతో విజయం సాధించింది రఘు (56), నరేష్ (31) విషు? (18) వర్ధన్ (15) పరుగులు తీశారు వెంకీ, ప్రవీణ్, ఉదయ్ ఒక్కొక వికెట్ తీసుకున్నారు. ఆదివారం ఉదయం ఆర్డీటీ క్రీడా మైదానంలో రైల్వే ఇంజనీర్స్, అనంతపురం పోలీస్




జట్ల మధ్య ఫైనల్స్ మ్యాచ్ జరుగుతుంది జిల్లా వెటర్నస్ క్రికెట్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ విజయరాజు తెలిపారు మ్యాచ్ అనంతరం బహుమతులు ప్రధానం జరుగుతుందని ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు మచ్చా రామలింగారెడ్డి పాల్గొంటారని తెలిపారు

# డిసెంబరు 15న తిరుప్పావై ప్రవచనాల ప్రారంభ సమావేశం

- తిరుపతిలో ఆరు చోట్ల ప్రవచనాలు
- దేశవ్యాప్తంగా 233 కేంద్రాలు

**అంకుశం న్యూస్ తిరుపతి డిసెంబర్ 13:** పవిత్రమైన ధనుర్మాసాన్ని పురస్కరించుకుని టీటీడీ ఆధ్వర్యంలో డిసెంబరు 16 నుంచి జనవరి 14వ తేదీ వరకు తిరుపతితోపాటు దేశవ్యాప్తంగా 233 కేంద్రాల్లో ప్రముఖ పండితులు తిరుప్పావై ప్రవచనాలు చేయనున్నారు. ఈ క్రమంలో డిసెంబరు 15న సాయంత్రం 5.30 గంటలకు తిరుపతిలోని అన్నమాచార్య కళామందిరంలో తిరుప్పావై ప్రవచనముల ప్రారంభ సమావేశం జరుగనుంది. టీటీడీ ఆళ్వార్ దివ్యప్రబంధ ప్రాజెక్టు ఆధ్వర్యంలో ఇందుకోసం ఏర్పాట్లు జరుగుతున్నాయి. తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్ స్వామి, తిరుమల శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్ స్వామి, ఇతర అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారు. ఈ సందర్భంగా ఆచార్య చక్రవర్తి రంగనాథన్ తిరుప్పావై ప్రవచనం చేస్తారు. ధనుర్మాసం ముగిసే వరకు తిరుమలలోని నాదనీరాజనం వేదిక, తిరుపతిలోని అన్నమాచార్య కళామందిరం, కెటి రోడ్డులోని శ్రీ వరదరాజస్వామివారి ఆలయం, శ్రీ గోవిందరాజ స్వామివారి ఆలయం దక్షిణ మాడవీధిలోని శ్రీ లక్ష్మీ నారాయణ స్వామివారి ఆలయం, శ్రీ గోవిందరాజ స్వామి వారి తేరుకు సమీపంలోని తొలప్ప మండపం, రామ్ నగర్ క్వార్టర్స్ వద్ద ఉన్న గీతా మందిరం, ఎల్ ఎస్ నగర్ లోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ప్రతిరోజు తిరుప్పావై ప్రవచనాల పారాయణం జరుగుతుంది.అదేవిధంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కరా?టక, పాండిచ్చేరి, మహారాష్ట్ర, ఒడిశా రాష్ట్రాల్లోని 233 కేంద్రాల్లో తిరుప్పావై ప్రవచన కార్యక్రమాలు జరుగనున్నాయి.

## పూరా?హుతితో శాస్త్రోక్తంగా ముగిసిన షోడశదిన సుందరకాండ పారాయణం





**అంకుశం న్యూస్ తిరుపతి డిసెంబర్ 13:** నవంబర్ 28 నుండి 16 రోజుల పాటు తిరుమలలో నిర్వహించిన షోడశదిన సుందరకాండ పారాయణం ధర్మగిరి వేద విజ్ఞాన పీఠంలో శనివారం పూరా?హుతితో ఘనంగా ముగిసింది. లోక కళ్యాణార్థం తలపెట్టిన పారాయణంలో భాగంగా నవంబర్ 28 నుండి డిసెంబర్ 13వ తేది వరకు ప్రతిరోజూ ఉదయం 8.30 నుండి 9.30 తిరుమలలోని వసంత మండపంలో సుందరకాండ పారాయణం, ధర్మగిరి వేద విజ్ఞాన పీఠంలో ఉదయం 9 నుండి 12 గంటల మధ్య ఆరాధన, అభిషేకం, హెూమం, అనుష్టానం నిర్వహించారు. అనంతరం పూరా?హుతితో ఈ కార్యక్రమం ముగిసింది.ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి, వేద విజ్ఞాన పీఠం ప్రిన్సిపాల్ శివ సుబ్రహ్మణ్య అవధాని, వేద పండితులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉచిత సేవలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి- న్యాయమూర్తి శ్రీ వంశీ కృష?

- అనపర్తి కోర్ట్ ఆవరణలో జరిగిన అవగాహనా సదస్సు







**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ డిసెంబర్ 13:** ప్రభుత్వం ప్రజల కోసం ఉచితంగా అందజేసే సేవలను అందరు వినియోగించుకోవాలని అనపర్తి కోర్టు న్యాయమూర్తి శ్రీ వంశీ క ృష? అన్నారు. మండల న్యాయ సేవాధికార సంఘం వారి ఆధ్వర్యంలో అనపర్తి కోర్ట్ ఆవరణలో జరిగిన అవగాహనా సదస్సు లో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమం లో పాల్గొన్న మరొక ముఖ్య అతిధి అనపర్తి ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ తాడి రామగుర్రెడ్డి మాట్లాడుతూ... రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ప్రజల కోసం అనేక వైద్య, ఆరోగ్య కార్యక్రమాలను అందజేస్తున్నాయని వాటిని వివరంగా ప్రజలకు తెలియజేసారు. కేంద్ర ప్రభుత్వ ఆయుష్మాన్ భారత్ పథకంలోఎంపిక చేసిన ఆసుపత్రుల్లో5 లక్షల వరకు వైద్య సహాయం అందుతుందని ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ ద్వారా ప్రారంభించిన ఈ కార్యక్రమాలను అందరు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ రామగుర్రెడ్డి కోరారు. ఈ కార్యక్రమం లో బార్ అసోసియేషన్ అధ్యక్షులు రవిషణ్ముఖరెడ్డి, డాక్టర్ శారదా ప్రసూన, మరికొందరు న్యాయవాదులు, ప్రజలు పాల్గొన్నారు.

## ధర్మవరంలో నిరుద్యోగ యువతకు ఉచిత బ్యాంక్ కోచింగ్

- 12 మంది విద్యార్థినులకు ఒక సంవత్సరం పాటు ఉచిత శిక్షణ, వసతి-భోజన సదుపాయాలు
- హాస్టల్ భోజన సదుపాయాల కోసం రూ.42,000 చెక్కు అందజేత




**అంకుశం న్యూస్ ధర్మవరం, డిసెంబర్ 13:** ధర్మవరం నియోజకవర్గంలోని నిరుద్యోగ, ప్రతిభావంతులైన యువతకు ఉద్యోగావకాశాలు కల్పించాలనే లక్ష్యంతో సంస్క ృతి సేవా స్వఛరేద సంస్థ ఆధ్వర్యంలో చేపట్టిన ఉచిత బ్యాంకింగ్ కోచింగ్ కార్యక్రమం విజయవంతంగా ముందుకు సాగుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా, నేడు సంస్క ృతి సేవా సంస్థ కార్యదర్శి శ్రీ ఒంటేరు శ్రీనివాస్ రెడ్డి గారు, ధర్మవరం నుండి ఎంపికైన 12 మంది ప్రతిభావంతులైన విద్యార్థినులకు ఒక నెలకు హాస్టల్ భోజన సదుపాయాల నిమిత్తం రూ.42,000/- విలువైన చెక్కును నంద్యాల జిల్లా 'గురు రాఘవేంద్ర బ్యాంకింగ్ కోచింగ్ సంస్థ' నిర్వాహకులకు అందజేశారు.

**ఒక సంవత్సరం పాటు సంపూర? ఉచిత సదుపాయాలు**
**సంస్కృతి సేవా సంస్థ తరపున:**
12 మంది ఎంపికైన విద్యార్థినులకు
ఒక సంవత్సరం పాటు ఉచిత బ్యాంకింగ్ కోచింగ్,
ఉచిత వసతి మరియు భోజన సదుపాయాలు,
అనుభవజ్ఞులైన అధ్యాపకులచే నాణ్యమైన శిక్షణ
అందిస్తూ, వారు బ్యాంకింగ్ రంగంలో ఉద్యోగం సాధించే విధంగా పూర్తి స్థాయిలో ప్రోత్సాహం మరియు మార్గనిర్దేశం అందిస్తున్నారు.

**మంత్రి సత్య కుమార్ యాదవ్ గారి ప్రేరణతో కార్యక్రమం**
ఈ శిక్షణా కార్యక్రమం రాష్ట్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రివర్యులు శ్రీ సత్య కుమార్ యాదవ్ గారి ప్రేరణతో అమలులోకి వచ్చింది.యువతకు విద్యతో పాటు నైపుణ్యాభివ ృద్ధి అవసరమని, ప్రత్యేకించి గ్రామీణ మరియు ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థినులకు సరైన అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత సమాజంపై ఉందని మంత్రి గారు స్పష్టంగా తెలియజేస్తూ ఈ కార్యక్రమానికి సత్యకుమార్ గారు పూర్తి మద్దతు అందిస్తున్నారు.

## టీటీడీ స్థానికాలయాల్లో ధనుర్మాసం సందరరేగా ప్రత్యేక కార్యక్రమాలు

**అంకుశం న్యూస్ తిరుపతి డిసెంబర్ 13:** టీటీడీ స్థానికాలయాల్లో ధనుర్మాసం సందరరేగా డిసెంబరు 16 నుండి 2026 జనవరి 14వ తేదీ వరకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. డిసెంబరు 16వ తేదీ మధ్యాహ్నం 1.23 గంటలకు ధనుర్మాసం ప్రారంభమవుతుంది.

**శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో....**
శ్రీనివాసమంగాపురం శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో డిసెంబరు 17 నుండి జనవరి 14వ తేదీ వరకు ప్రతిరోజూ ఉదయం 4 నుండి 6 గంటల వరకు సుప్రభాతం స్థానంలో ఏకాంతంగా తిరుప్పావై పారాయణం, భక్తులకు ధనుర్మాస దర్శనం కల్పిస్తారు. ఈ కారణంగా సుప్రభాతం సేవా టికెట్లు జారీ చేయరు. భక్తులు ఈ విషయాన్ని గమనించాలని కోరడమైనది.
తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో... తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో ధనుర్మాసం సందరరేగా డిసెంబరు 17 నుండి జనవరి 14వ తేదీ వరకు భక్తులకు ధనుర్మాస దర్శనం కల్పిస్తారు. మొదటిరోజైన డిసెంబరు 16న సాయంత్రం ధనుర్మాసం గంట కారణంగా సహస్రదీపాలంకార సేవ రద్దయింది. ఆలయంలో నెల రోజుల పాటు ఉదయం 5.15 నుండి 6.15 గంటల వరకు ధనుర్మాసం గంట, ధనుర్మాస దర్శనం కల్పిస్తారు.

# రాష్ట్రంలో విచ్చలవిడిగా గంజాయి, డ్రగ్స్

**– మత్తు పధార్ధముల అక్రమ రవాణాకు ప్రభుత్వం సమాధానం చెప్పాలి.**

**– డా. పోతుల నాగరాజు డిమాండ్.**

**అంకుశం న్యూస్ అనంతపురం డిసెంబర్ 13:** దేశ భవిష్యత్తు తరగతి గదిలోనే నిర్మాణం జరుగుతుంది అనే స్ఫూర్తి కి విరుద్ధగా పాలకుల నిర్లక్ష్యం వలన అదే తరగతి గదులలో విద్యార్థులకు గంజాయి, ఇతర రకాల మత్తు పధార్ధలు దొరుకుతున్నాయి అని పత్రికలలోను, ఛానల్ లలోను ఇలాంటి కథనాలు ఈ మధ్య కాలంలో ఏదో ఒక చోట రాష్ట్రంలో దొరికింది అని వస్తా ఉంటే, వీటిని అరికట్టవలసిన పోలీస్, ఇతర నిఘా సంస్థలు వాటిని అజమాయిషీ చేసే పెద్దలు ఏం చేస్తున్నారు. అని రిజర్వేషన్ల పరిరక్షణ సమితి, వ్యవస్థాపకులు పోతుల నాగరాజు రాష్ట్ర ముఖ్యమంత్రి ని అభ్యర్థిస్తూ, ఇలాంటి మత్తు సరఫరా వల్ల రాష్ట్రం లో యువత భవిష్యత్తు సర్వనాశనం అవుతుంది. దీనికి బలి అయ్యేది పేద, మధ్య తరగతి కుటుంబాల పిల్లలు, దళిత, గిరిజన, బలహీన వర్గాలకు చెందిన వారి పిల్లల భవిష్యత్తు పాడు అవుతుంది. పోతుల నాగరాజు ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి ప్రమాద బరితమయిన వాటిని అరికట్ట వలసిన బాధ్యత ప్రభుత్వం కు ఉంటుంది. కానీ రాష్ట్రంలో ఇది ఒక పెద్ద వ్యాపారంగా కొద్ది మంది ప్రజాప్రతినిధులే ఇలాంటి వ్యాపారంకు అన్ని విధాల సహాయ సహకారం అందిస్తూ, డ్రగ్స్ మాఫియాకు పరోక్షంగా సహకరిస్తూ న్నారు అనే అనుమానం కూడా కలుగుతుంది. అని పోతుల నాగరాజు అన్నారు. అందుకే ముఖ్యమంత్రి ఈ మాఫియా పైన ప్రత్యేక




నిఘా ఏర్పాటు చేసి మత్తు, గంజాయి అక్రమంగా రాష్టంలోకి ప్రవేశం జరగకుండా పటిష్ట మైన పోలీస్ వ్యవస్థ ను ఏర్పాటు చేసి, వీటిని నడుపుతూ సమాజంను కలుసితం చేసే వారిని ఈ సమాజం నుంచి బహిష్కరణ జరిగే విధంగా చర్యలు చేపట్టి, ప్రత్యేక న్యాయ స్థానాలు ఏర్పాటు చేసి కఠినంగా శిక్షలు అమలు చేసి భవిష్యత్తు లో ఇలాంటి అనైతిక వ్యాపారం చేయకుండా వారిని కట్టడి చేయాలని, ఇలాంటి వ్యాపారంతో సంబంధం ఉంది అని విచారణలో తెలితే వారిని ఎలాంటి ఎన్నికల లో పోటీ కి అవకాశం లేకుండా శ్వాసతంగా నిషేధం విధించే విధంగా చట్టం తీసుకొని రావాలని, ముఖ్యమంత్రి కి, పోతుల నాగరాజు గారు విజ్ఞప్తి చేస్తున్నారు.

# సెల్ ఫోన్లకు పిల్లలు దూరంగా ఉండాలి







**– పిల్లలకు అ,ఆలు నేర్పే తల్లి అంగన్వాడీ కార్యకర్తే..**

**– పరిటాల సునీత**

**– అలాంటి తల్లులపై కేసులు పెట్టించిన చరిత్ర వైసీపీ ప్రభుత్వానిదే**

**– అంగన్వాడీలకు సెల్ ఫోన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే సునీత**

**అంకుశం న్యూస్ అనంతపురం డిసెంబర్ 13:** పిల్లలకు అన్నం తినడం, అ,ఆలు నేర్పే మొదటి తల్లులు అంగన్వాడీ కార్యకర్తలేనని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రామగిరి ఎంపీడీవో కార్యాలయంలో అంగన్వాడీలకు సెల్ ఫోన్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. చెన్నేకొత్తపల్లి, రామగిరి, కనగానపల్లి మండలాలలోని అంగన్వాడీలకు సెల్ ఫోన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ అధికారులు, అంగన్వాడీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. చెన్నేకొత్తపల్లి మండలంలో 6మందికి, రామగిరి మండలంలో నలుగురికి, కనగానపల్లి మండలంలో 8మందికి మొత్తం 18 మంది అంగన్వాడీ మినీ వర్కర్స్ ను మెయిన్ వర్కర్స్ గా ఉన్నతీకరించారు. వారికి ధ్రువీకరణ పత్రాలను ఎమ్మెల్యే పరిటాల సునీత అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు మెరుగైన సేవలను అందించేందుకు ప్రభుత్వం అంగన్వాడీ కార్యకర్తలకు సెల్ ఫోన్లను పంపిణి చేయడం జరుగుతుందన్నారు. ఒక్కో సెల్ ఫోన్ ధర 12వేల 500 రూపాయలు వెచ్చించి మీకు ఈ సెల్ ఫోన్లు అందించిందన్నారు. అంగన్వాడీలు ప్రతి రోజూ బాల సంజీవని, పోషణ్ ట్రాకర్, మాతృవందన యోజన.. తదితర యాప్ లు, పిల్లల పోషణ, బరువు, ఎత్తు కొలతలు.. వంటి వాటిని నమోదు చేయాలన్నారు. రాప్తాడు నియోజకవర్గంలోని 6 మండలాల్లోని 349 సెంటర్లలోని అంగన్వాడీ వర్కర్లకు సెల్ ఫోన్స్ పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. రామగిరి, కనగానపల్లి, చెన్నేకొత్తపల్లి మండలాల్లో 171 అంగన్వాడీ సెంటర్ల వారికి సెల్ ఫోన్లు అందజేశామన్నారు. పిల్లలకు మరో తల్లిలాగా అన్నీ నేర్పేది అంగన్వాడీలేనన్నారు. రెండేళ్లు దాటిన తర్వాత నుంచి వారి గురించి అన్ని రకాలుగా తపన పడుతుంటారన్నారు. భోజనం తినేది నేర్పే దగ్గర నుంచి అ,ఆలు దిద్దేది నేర్పించే వరకు అన్నీ వారు ఒక తల్లిలా చూసుకుంటారన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో పరిశుభ్రమైన వాతావరణం ఉండాలని.. ప్రభుత్వం నుంచి వచ్చే ఆహారాన్ని ఎప్పటికప్పుడు అందించాలన్నారు. పాడైపోయిన వాటిని పెట్టి ఇబ్బందికర పరిస్థితులు తీసుకురావద్దన్నారు. పిల్లల విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అక్కడక్కడ జరిగే పొరుపాట్లు అందరికీ చెడ్డపేరు తెస్తాయన్నారు. గతంలో తాను స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రిగా ఉన్న సమయంలో చేపట్టిన కార్యక్రమాలను గుర్తు చేశారు. అంగన్వాడీలకు అన్ని రకాలుగా అప్పట్లో అండగా ఉన్నామన్నారు. కానీ ఆ తర్వాత వైసీపీ ప్రభుత్వంలో చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. వేతనాలు, ఇతర సౌకర్యాల కోసం అంగన్వాడీలు పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తే వారి పట్ల కనీస కణికరం లేకుండా ప్రవర్తించారన్నారు. తాము కూడా వారికి అప్పుడు అండగా నిలిచామన్నారు. ఇప్పుడు మీ సమస్యల పరిష్కారం కోసం ముఖ్యమంత్రి వద్దకు వెళ్తామని హామీ ఇచ్చారు. మీరు అడిగే న్యాయమైన డిమాండ్లు పరిష్కారమయ్యేందుకు చొరవ తీసుకుంటామన్నారు. మరోవైపు పిల్లలకు చిన్న వయసు నుంచే తల్లిదండ్రులు సెల్ ఫోన్లు అలవాటు చేయించారన్నారు. దీని వలన పిల్లలకు చాలా రకాల ఆరోగ్య సమస్యలు వస్తాయన్నారు. తల్లిదండ్రులకు పేరెంట్స్ మీటింగ్ నిర్వహించి ఇలాంటి వాటిపై అవగాహన కల్పించాలని ఎమ్మెల్యే సునీత సూచించారు...

## సిరిగుడి బెనర్జీ సేవలు అభినందనీయం

**– సీనియర్ రాజకీయ నాయకులు ఆకుల శ్రీనివాస్ కుమార్ నివాళి**





**అంకుశం న్యూస్ విజయవాడ, డిసెంబర్ 13:** సమాజానికి దివంగత సిరిగుడి బెనర్జీ సేవలు అభినందనీయమని సీనియర్ రాజకీయ నాయకులు ఆకుల శ్రీనివాస్ కుమార్ నివాళులర్పించారు. శనివారం సిరిగుడి బెనర్జీ వర్ధంతి కార్యక్రమం కొత్తపేట చేపల మార్కెట్ సమీపానున్న దూది ఫ్యాక్టరీ సందులో నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆకుల శ్రీనివాస్ కుమార్ మాట్లాడుతూ స్వర్గీయ వంగవీటి మోహనరంగా అనుచరునిగా, కాంగ్రెస్ పార్టీ చురుకైన కార్యకర్తగా, యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షునిగా బెనర్జీ పనిచేశారని చెప్పారు. ఆనాటి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ అనేక ఉద్యమాలలో పాల్గొన్నారన్నారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో బెనర్జీ ముందుండేవారిని కొనియాడారు. రాజకీయాలకు అతీతంగా అందరితో సన్నిహితంగా ఉంటూ సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించే వారన్నారు. జాతీయ నేతల జయంతులు వర్ధంతిలు నిర్వహించే వారని చెప్పారు. మాజీ కార్పొరేటర్ సంపర రాంబాబు మాట్లాడుతూ నిబద్ధత గల కాంగ్రెస్ వాదిగా బెనర్జీ సేవలందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో దుర్గా బ్యాంక్ మాజీ వైస్ చైర్మన్ అల్లం పూర?చంద్రరావు, బెనర్జీ మిత్ర బృందం, ఆయన కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ధర్మాఆసుపత్రికి ప్రాణవాయువు సరఫరా మిషన్ బహుకరించి నసత్తి వెంకటరెడ్డి



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ డిసెంబర్ 13:** అనపర్తి గ్రామానికి చెందిన శ్యామల ఎంటర్ప్రైజెస్ అధినేత సత్తి వెంకటరెడ్డి ఆర్థిక సౌజన్యంతో(ఆక్సిజన్ కాన్సంట్రేటర్) ప్రాణవాయువు సరఫరా మిషన్ ప్రభుత్వ ఆసుపత్రికి అందజేశారు, ఆసుపత్రి పర్యవేక్షకులు తాడి రామగురెడ్డి సమక్షంలో వైద్య బృందానికి అందజేశారు, దాత సత్తి వెంకటరెడ్డిని ఆసుపత్రి కమిటీ సభ్యులు మేడపాటి అన్నవరం అభినందించారు, డాక్టర్ సునీల్ రాజు, డాక్టర్ డేవిడ్ రత్నం, హెడ్ నర్సు కనకదుర్గ, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగావకాశాలను సద్వినియోగం చేసుకోండి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాబ్ మేళాలో ఎమ్మెల్యే వేగుళ్ళ




**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ డిసెంబర్ 13:** ప్రభుత్వం కల్పిస్తున్న ఉద్యోగ అవకాశాలను యువత సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు అన్నారు. మండపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఐ టి సి ఎం ఎస్ కె ప్రథమ్ సంస్థ ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి కె వి శ్రీనివాస రావు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ కార్య క్రమాన్ని మండపేట ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వర రావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత ప్రభుత్వం కల్పిస్తున్న ఉద్యోగావకాశాలను సద్వినియోగం చేసుకుని, కుటుంబానికి ఆసరాగా నిలువాలని సూచించారు. జిల్లా ఉపాధి కల్పన అధికారిణి ఇరవాడ వసంత లక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో బాటు సాంకేతిక పరిజ్ఞానం కూడా సముపార్జించాలని తెలిపారు. జాబ్ మేళాలో 15 కంపెనీలు పాల్గొన్నాయి. 150 మంది ఉద్యోగార్థులు హాజరయ్యారు. 65 మంది ఎంపిక అయ్యారని ప్రథమ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ కో ఆర్డినేటర్ యశోద లక్ష్మీ, తెలిపారు. ఈ కార్యక్రమంలో మారేడుబాక సర్పంచ్ మటపర్తి గోవింద రాజు,కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఆనంద్, అధ్యాపకులు శంకరనారాయణ, లెఫ్టినెంట్ కమాండర్ డాక్టర్ కె ఎస్ ఆర్, కిరణ్ కుమార్, రామ కృష?, డాక్టర్ మధు కుమార్, అభినయ్ ప్రథమ్ ప్రతినిధులు జగదీష్, విరేఖ, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

## విశ్వం టాలెంట్ స్కూల్‌కు స్కూల్ ఎక్సలెన్స్ అవార్డ్



**అంకుశం న్యూస్ తిరుపతి, డిసెంబర్ 13 :** విశ్వం టాలెంట్ స్కూల్ కు ప్రతిష్టాత్మక ఎక్సలెన్స్ అవార్డు దక్కింది. 2025-%2026 విద్యాసంవత్సరానికి గాను నిర్వహించిన బ్రెయిన్‌ఫీడ్ స్కూల్ ఎక్సలెన్స్ అవార్డ్స్ కార్యక్రమంలో విద్యారంగంలో నిరంతర నాణ్యత, నవీన బోధనా విధానాలు, ఆధునిక మౌలిక సదుపాయాలతో ముందుకు సాగుతున్న తిరుపతి విశ్వం టాలెంట్ స్కూల్ కు "బెస్ట్ అకడమిక్ ఎక్సలెన్స్ స్కూల్", "బెస్ట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ స్కూల్" విభాగంలో ఈ అవార్డును సొంతం చేసుకుంది. ఈ సందర్భంగా విశ్వం విద్యాసంస్థల చైర్మన్ డా. ఎన్.విశ్వనాథ్ రెడ్డి, అకడమిక్ డైరెక్టర్ ఎన్. విశ్వచందన్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థుల్లో బలమైన పునాదిని ఏర్పరచడమే తమ ప్రధాన లక్ష్యమన్నారు. అందుకోసం విశ్వం టాలెంట్ స్కూల్‌లో సాధారణ పాఠ్యాంశాలను పోటీ ప్రవేశపరీక్షల తయారీతో సమన్వయం చేసి ప్రత్యేక అధ్యయన విధానాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. ప్రత్యేకంగా సైనిక్ స్కూల్, జవహర్ నవోదయ విద్యాలయాలు, మిలిటరీ స్కూల్స్ ప్రవేశపరీక్షలకు సమగ్ర శిక్షణ అందిస్తూ, విద్యార్థులను చిన్న వయసు నుంచే క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, దేశభక్తి భావనలతో తీర్చిదిద్దుతున్నామని పేర్కొన్నారు. అవార్డ్స్ నిర్వాహకులు మాట్లాడుతూ విశ్వం టాలెంట్ స్కూల్ అకడమిక్ ఫలితాలు, జాతీయస్థాయి పోటీ పరీక్షల్లో సాధిస్తున్న విజయాలు, నాణ్యమైన బోధన విధానం, సాంకేతిక సదుపాయాలతో కూడిన మౌలిక వసతులు, విద్యార్థులకు అందిస్తున్న సురక్షిత వాతావరణం కారణంగా ఈ అవార్డులు అందజేశామని తెలిపారు. అంతేకాకుండా, 2025 సైనిక్ స్కూల్ ప్రవేశపరీక్షలో రాష్ట్ర స్థాయి ప్రథమ ర్యాంక్ సాధించడం విశ్వం టాలెంట్ స్కూల్ విద్యాప్రమాణాలకు గట్టి నిదర్శనమని వారు ప్రశంసించారు. విద్యార్థుల సమగ్ర వ్యక్తిత్వ వికాసం కోసం విశ్వం టాలెంట్ స్కూల్‌లో డిజిటల్ క్లాస్‌రూములు, విశాలమైన క్యాంపస్, ఆధునిక ల్యాబ్స్, క్రీడా సదుపాయాలు, శుభ్రమైన హాస్టల్ వసతులు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. విద్యతో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలు, సమాజానికి ఉపయోగపడే పౌరులుగా విద్యార్థులను తీర్చిదిద్దడమే తమ విద్యాతత్వమని వారు స్పష్టం చేశారు. ఈ ఘనత సాధించడంలో సహకరించిన విద్యార్థులు, తల్లిదండ్రులు, అధ్యాపక బృందం, సిబ్బంది అందరికీ వారు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

## అనంత ఆసుపత్రిలో మౌలిక వసతులు పెంచుతాం





**– ప్రభుత్వ ఆసుపత్రిలో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నాం :**

**– ఎంపీ అంబిక లక్ష్మీనారాయణ**

**అంకుశం న్యూస్ అనంతపురం, డిసెంబర్ 13 :** అనంతపురం నగరంలోని ప్రభుత్వ ఆసుపత్రి నందు మౌలిక వసతులు పెంచేందుకు ప్రత్యేక ప్రణాళికలు తయారు చేస్తున్నామనిలిప్రభుత్వ ఆసుపత్రి అంటే భయపడే రోజుల పోయి సిబ్బంది మంచి సేవ చేయాలని, ఆసుపత్రిలో రోజురోజు అనేక వసతులు ఏర్పాటు చేస్తున్నామని, వీలైనంత ఎక్కువ అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నామని ఎంపీ అంబిక లక్ష్మీనారాయణ అన్నారు. శనివారం అనంతపురం నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో మీనాక్షి ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్యాటరింగ్ వెంకట రమణ 20 స్ట్రెచర్స్ ను ప్రభుత్వ ఆసుపత్రికి ఉచితంగా అనంతపురం పార్లమెంట్ సభ్యులు చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ఇప్పటికే రాయలసీమలో అనంతపురం ఆసుపత్రిలో మదర్ మిల్క్ సెంటర్ ఏర్పాటు చేశారని, ప్రజల నుంచి మంచి ఆదరణ పెరుగుతున్నదని, పేషంట్ బంధువుల కొరకు విశ్రాంతి గదులు కడుతున్నామని, త్వరలో సెంట్రల్ ల్యాబ్ ఏర్పాటు చేస్తున్నామని, వైద్య విద్యార్థుల కొరకు సిఎస్ఆర్ కింద స్పెషల్ బస్సు ఏర్పాటు చేస్తున్నారని తెలియజేశారు. ఆసుపత్రికి 20 స్ట్రెచర్స్ అందచేయడం చాలా సంతోషమని, వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ కమిటీ సభ్యులు రత్నమయ్య, నరసింహులు, హాస్పటల్ సూపరింటెండెంట్ సుబ్రహ్మణ్యం, ఆర్ఎంఓ హేమలత, ఏవో మల్లికార్జున, వివిధ విభాగాల డాక్టర్లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# డిసెంబరు 16 నుండి జనవరి 14వ తేదీ వరకు ధనుర్మాసం

**– డిసెంబరు 17వ తేదీ నుండి సుప్రభాతం స్థానంలో తిరుప్పావై**

**అంకుశం న్యూస్ తిరుమల డిసెంబర్ 13:** తిరుమల శ్రీ వెంకటేశ్వరస్వామి మాసోత్సవాల్లో అత్యంత ముఖ్యమైనదిగా భావించే ధనుర్మాసం డిసెంబరు 16వ తేదీన ప్రారంభం కానుంది. ఆరోజు మధ్యాహ్నం 1.23 గంటలకు ధనుర్మాస ఘడియలు ప్రారంభం కానున్న నేపథ్యంలో డిసెంబరు 17వ తేదీ నుండి స్వామివారికి నిర్వహించే సుప్రభాత సేవ స్థానంలో తిరుప్పావై నివేదిస్తారు. కాగా జనవరి 14న ధనుర్మాస ఘడియలు ముగియనున్నాయి. ధనుర్మాసం సందర్భంగా శ్రీవారికి విశేష కైంకర్యాలు నిర్వహిస్తారు. బిల్వ పత్రాలతో సహస్ర నామార్చన చేస్తారు. శ్రీవిల్లి పుత్తూరు చిలుకలను ప్రతి రోజూ స్వామివారికి అలంకరిస్తారు. ధనుర్మాసం సందర్భంగా శ్రీవారికి విశేష నైవేద్యాలుగా దోశ, బెల్లం దోశ, సుండలు, సీరా, పొంగల్ వంటి ప్రసాదాలను నివేదిస్తారు.

ధనుర్మాసానికి విశేష ప్రాధాన్యం...పురాణాల ప్రకారం ధనుర్మాసంలో దేవతలు సూర్యోదయానికి ఒకటిన్నర గంట ముందుగా నిద్రలేచి బ్రహ్మ ముహూర్తంలో శ్రీమహావిష?వును ప్రత్యేకంగా ప్రార్థిస్తారు. కావున ఈ మాసానికి సౌరమానంలో ప్రత్యేక ప్రాధాన్యం ఉంది.

ఆండాళ్ తిరుప్పావై పారాయణం... 12 మంది ఆళ్వార్లలో శ్రీ ఆండాళ్(గోదాదేవి) ఒకరు. ఈమెను నాచియార్ అని కూడా పిలుస్తారు. శ్రీవేంకటేశ్వరస్వామివారిని స్తుతిస్తూ ఆండాళ్ రచించిన 30 పాశురాలను కలిపి తిరుప్పావై అంటారు. ఆళ్వార్ దివ్యప్రబంధంలో తిరుప్పావై ఒక భాగం. తమిళ సాహిత్యంలో దీనికి విశేష ప్రాచుర్యం ఉంది. శ్రీవారి ఆలయంలో నెల రోజులపాటు జరిగే తిరుప్పావై పారాయణంలో రోజుకు ఒకటి వంతున అర్చకులు నివేదిస్తారు. ఈ సందర్భంలో సాధారణంగా భోగశ్రీనివాసమూర్తికి బదులుగా శ్రీకృష?స్వామివారికి ఏకాంతసేవ నిర్వహిస్తారు. ఈ తిరుప్పావై పఠనం పూర్తిగా ఏకాంతంగా జరుగుతుంది.

## అనాధ ఆశ్రమం లో అన్నదానం



**అంకుశం న్యూస్ ధర్మవరం డిసెంబర్ 13:** ధర్మవరం మారుతీ నగర్ కు చెందిన చిన్నారి మేధాన్స్ నందన్ జన్మదిన శుభ సందర్భంగా తల్లి తండ్రులు ఎమ్. వెంకటేష్, శ్రీ మతి ఎమ్. సుప్రజ, దంపతులు, మరియూ ఎమ్. పద్మావతి, ఎమ్. కిషోర్ తదితరులు కుటుంబ సభ్యులు అందరూ కలిసి ధర్మవరం మండలం గొట్లూరు అనాధ ఆశ్రమం లో శనివారం అన్నదానం చేశారు.

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న మంత్రి సవితమ్మ

**అంకుశం న్యూస్ తిరుమల డిసెంబర్ 13 :** రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖల మంత్రి వర్యులు శ్రీమతి సవితమ్మ గారు తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని పెనుకొండ నియోజకవర్గ కార్యకర్తలతో కలసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, రాష్ట్ర ప్రజల శ్రేయస్సు, అభివృద్ధి కోసం స్వామివారిని ప్రార్థించారు. అనంతరం ఆలయ వేద పండితులు మంత్రి సవితమ్మ గారికి వేదాశీర్వచనం అందజేశారు. అనంతరం, శ్రీ వేంకటేశ్వర స్వామి దర్శనార్థం తిరుమలకి విచ్చేసిన ప్రముఖ సినీ నటులు రజనీకాంత్ గారిని మర్యాదపూర్వకంగా కలసిన మంత్రి సవిత గారు..